# కన్నెపిల్ల

సి.వి.ఆర్.యస్.బాలామణి

కన్నెపిల్ల కమ్మని కలల్లా పరుగెడుతున్నాయి విశాల గగనంలో వెండిమబ్బులు. అంతలోనే ఓర్వలేని కారుమబ్బులు వెండిమబ్బుల్ని కమ్మేసాయి. చక్కగా సింగారించుకుని సిగ్గుతో విల్చున్న ప్రకృతి కన్య భయకంపితయ్యి భోరున ఏడ్వసాగింది. ఆమె సింగారమంతా పోయి నానా భీభత్సంగా ఉంది. నిజానిజాలు తెలియక కారుకూతలు కూసే లోకంలాగ భీకరంగా ఉరిమింది ఉరుము.

ఆ కుంభవృష్టిలో ఇంటికి వెళ్ళలేక, స్నేహితురాలింట్లో కూర్చోలేక సతమతమవుతోంది జయలలిత.

'ఎలాగే ఉషా? చీకటి పడిపోతూంది. ఆలస్యంగా వెళ్తే మా అమ్మగారు కోప్పడతారే.' అంది ఆందోళనగా ఏనుగు తొండాల్లాంటి వర్షపు ధారలను చూస్తూ జయలలిత.

'ఈ వర్షంలో ఎలా వెళ్తావే జయా? మీ అమ్మగారు మటుకు ఏమంటారేమిటి? మా ఇంటికేగా నీవు వస్తా.' అంది ఉషశ్రీ మందలింపుగా.

'ఇంతలోనే వర్షమొచ్చేస్తుందనుకోలేదు.' బెంగగా అంది జయ.

'ఈ జీవితమింతేనే జయా! క్షణంలో ఏమొస్తుందో మనకు తెలియదు. ఇందాకటి వరకూ మనోహరంగా ఉన్న వాతావరణం ఇప్పుడెలా మారిపోయిందో చూసావా? ప్రతిదీ తన ప్రతిభేనని విర్రవీగే ఈ మానవుల్ని చూసి జాలిపడాల్సిందే.' వేదాంత ధోరణిలో అంది ఉషశ్రీ. ఆ స్నేహితురాళ్ళిద్దరూ విన్నో చర్చించుకున్నారు. పరసోక్తు లాడుకున్నారు. కిలకిల మన్నారు. వారి కిలకిల నవ్వులు విందామని ముచ్చటపడిన వరుణ దేవుడు సరిగా వినబడవేమోనని వర్షపుజోరు తగ్గించాడు.

ఉషతో మాట్లాడుతోందన్న మాటేగాని ఒకప్రక్క అమ్మ ఏమంటుందోనన్న భయం పీడిస్తోంది జయని.

'హమ్మయ్య! ఇక వెళ్తానే ఉషా!' అంటూ లేచింది జయ.

'ఏవరేనా ఎత్తుకు పోగలరు జాగ్రత్త!' నవ్వుతూ సాగనంపింది ఉష.

చలిగాలి చక్కిలిగింతలు పెడుతూంటే, సన్నని వర్షపు తుంపరలకి శరీరం పులకితమవుతూంటే, తీయని అనుభూతులకి లోనవుతూ, బెదురు చూపులతో, దడదడలాడే హృదయంతో, తడబడే అడుగులతో ఎడంచేత్తో పుస్తకాలు పుచ్చుకుని, కుడిచేత్తో మధ్య మధ్య పయిట సవరించుకుంటూ నడుస్తోంది కుందనపు బొమ్మలాంటి కన్నెపిల్ల జయలలిత.

'చిటపట చినుకులు పడుతూ ఉంటే, చలికాడే సరసన ఉంటే' జయలలితకేసి ఓరగా చూస్తూ వెకిలిగా నవ్వుతూ పాట లంకించుకున్నాడు ఒక రోడ్డుసైడు రోమియో.

జయలలిత నడక వేగం పుంజుకుంది.

'ఛీ! మానర్‌లెస్ బ్రూట్స్! ఎంత చదువుకున్న ఒకమ్మాయి-ఆడపిల్ల కనబడితే చాలు, ఆఖరికి రిక్షావాడుకూడ కవిత్వం (బజారు) ఒలకపోస్తాడు. ఆడది ఒంటరిగా రోడ్డుమీదకు రావడమే భయం. కాస్త చనువుగా మాట్లాడితే విపరీతార్థాలు తీస్తారు. రమానాథ్ తనకు పెద్ద ప్రేమలేఖ వ్రాసాడు. పిచ్చి వెధవ! లెక్చరరు నిరంజనం తను సరదాగా నవ్వుతూ మాట్లాడుతుందని ఏమను కున్నాడో తన చేతిని పట్టుకున్నాడు. నలభై ఐదు ఏళ్ల పడుచువాడు శర్మ 'నేనెప్పుడేనా నీకలల్లోకి వచ్చానా జయా?!' అంటూ అదోరకంగా చూస్తూ నవ్వుతూ భుజంమీద చెయ్యి వేసాడు. కన్నెపిల్లని చూస్తే కళ్లు కుడతాయి కాబోలు. దరిద్రపు వెధవలు! తనంటే ఏమను కున్నారో! ఇంకెన్నాళ్లులే. ఇంకో ఏడాది పోతే తన చదువయిపోతుంది. చక్కగా పెళ్లిచేసికుని, కంచుకోటలాంటి తన భర్త కౌగిట్లో హాయిగా ఆదమరచి నిద్రించ వచ్చు. ఒకవేళ తన భర్తకూడ ఇలాంటి వాడయితే? అమ్మో! వద్దు. మంచివా డవ్వాలి. శివాజీలాంటి సహృదయుడు అవాలి.'

జయలలిత కన్నె మనసు కలవరిస్తోంది.

'వానకి లైట్లు పోయాయి. కిరసనాయి లేమన్నా ఉంటే ఇద్దూ' అంటూ వచ్చిన సత్తెమ్మ వీధి గుమ్మంలోనుంచి శేషమ్మతో మాట్లాడుతూ మాట్లాడుతూ ఒక్కసారిగా గతుక్కుమ్మంది.

'చూసావుటే శేషమ్మా! రాజేశ్వరి కూతురు ఇప్పుడొస్తోందే. దీని తిరుగుడు తగలడ. మాయదారి చదువులుగాని, మానాభిమానాల్ని మంట గలుపుతున్నాయి. అందుకనే మా రత్నాన్ని సమర్తాడగానే చదువు మానిపించి వంటా వార్పూ నేర్పుతున్నాను.'

'ప్రొద్దు గ్రుంకేదాకా తిరగడమేనా? అయినా తల్లిదండ్రులకు తెలిసుండాలి. పిల్లలు పాడవుతూంటే బుద్ధి చెప్పాకో నక్కరలేదూ?' సర్వం తనకు తెలుసునను కునే శేషమ్మ వంత పాడింది.

వారి వాక్కులు జయలలిత హృదయాన్ని గాయపరిచాయి. భారంగా ఇంట్లో అడుగు పెట్టింది.

'ఏమే! ఇంత ఆలస్యమయిందేం? కాలేజీ అవగానే ఇంటికి రావాలని తెలియదా? బొత్తిగా భయం భక్తీ లేకుండా పోయాయి. పెళ్లీడుకొచ్చిన పిల్లవి కూడాను. ప్రొద్దుపోకుండా ఇంటికి రాలేవూ?' ఖంగుమంది తల్లి కంఠం.

'అది కాదే అమ్మా! వానొచ్చిందికదూ. అందుకని ఉషశ్రీ వాళ్లింట్లో ఉండి పోయానే.'

కూతురెంత చెప్తున్నా వినకుండా తన ధోరణిలో తను సాగిపోయింది రాజేశ్వరి.

'జయా! నీ వరస నాకేం నచ్చలేదు.' చిరాగ్గా అన్నాడు శంకరం.

'అబ్బ! ఎప్పుడూ ఇంతే. చదువు కుంటూంటే చెడగొడతాడు.' అనుకుంటూ 'ఏమిటన్నయ్యా, నువ్వనేది? నాకేమీ అర్థం కావడం లేదు.' అంది జయ.

'అవును. నీకేం అర్థం అవుతుంది? విచక్షణా జ్ఞానంఉంటేగా? చిన్నప్పటినుండి కలిసి చదువుకుంటే మటుకు, ఎంత అన్నా చెల్లెళ్లలా ఉంటే మటుకు రోడ్డుమీద కనబడితే మాట్లాడెయ్యడమేనా? మంచి, చెడూ తెలిస్తేగా నీకు?' అంటూ రుస రుసలాడుతూ వెళ్లిపోయాడు, ఆడపిల్ల లతో స్నేహం చేస్తూ, ఆడపిల్లలకి స్నేహ పూర్వకంగా లెటర్సు వ్రాసే శంకరం.

పుస్తకం మూసేసి లైటార్పి పడు కుంది జయ. గుండె బరువెక్కి కన్నీళ్లు ధారాపాతంగా కారుతూంటే దిండులో తల దాచుకుంది జయ.

సూర్యం అన్నయ్యతో మాట్లాడితే తప్పా? ఎంత సంకుచిత స్వభావులు వీళ్లు? స్త్రీ—స్వాతంత్ర్యం అంటూ ఎన్నో ఉప న్యాసాలిస్తారు. కాని ఆచరణలో అవి మృగ్యమే. కన్నెపిల్ల జీవితం ఎంత నికృష్టం? తల్లిదండ్రుల కనుమానం, అన్నయ్యల కనుమానం, అందరికీ అను మానమే. సాటి స్త్రీలే చూపించలేరు సమ రస భావం. కన్నెపిల్ల నవ్వితే అనుమానం, మాట్లాడితే అనుమానం, చూస్తే అను మానం, కూర్చుంటే అనుమానం, నుంచుంటే అనుమానం. ఇలాంటి బ్రతుకు వద్దు బాబూ! ఇంకెన్నాళ్లులే ఈ బాధ? పెళ్లి అయ్యేవరకేగా? తర్వాత చక్కగా భర్తచెంత కూర్చుని అతని చిలిపి నవ్వులకి, కొంటె చూపులకి కరగిపోతూ హాయిగా జీవితాన్ని గడిపేయవచ్చు. అప్పుడు తనని ఎవరేమంటారు?'

'ఒకవేళ తన భర్త మంచివాడు కాక పోతే? సుగుణ మొగుడు వట్టి అనుమా నస్తుడట. 'కాలేజీలో చదివేటప్పుడు ఎవరి నేనా ప్రేమించావా?' అంటూ చంపుకు తింటాడట. ఒక్కొక్కప్పుడు పశువులా కొడ్తాడట కూడ. తన భర్త అలాంటి వాడయితే? అమ్మో ఇంకేమన్నా ఉందా? తను భరించలేదు. వద్దు తన కలాంటి మొగుడు వద్దు. విశాలమైన హృదయం కలవాడు, ఆ విశాలహృదయంలో తనని ముద్దుకునేవాడు, నగుమోముతో ముద్దిడుకునేవాడు, ప్రేమానురాగములతో స్వర్గాన్ని చూపించేవాడు కావాలి'

కళ్లముందు రాజకుమారుడు లాంటి ఊహాసుందరుడు కదలాడుతూంటే వల్లమాలిన సిగ్గు ముంచుకొచ్చింది జయ లలితకి.

'ఛీ! తనమనస్సు కసలు బుద్ధిలేదూ ఇంత బరితెగించి పోయిందేమిటో? బొత్తిగా సిగ్గు లేకుండా పోయింది' మన స్సుని మందలిద్దామని ఎగిరెగిరి పడుతున్న ఎదమీద చేయి వేసికుంది. అయినా ఆమె కన్నెమనసు చెప్పినమాట వినకుండా గంతు లేస్తోంది. మధురానుభూతు లెన్నో ఒక్కుమ్మడిగా వచ్చి మత్తు కల్గిస్తూంటే హాయిగా నిద్రపోయింది జయలలిత.

* * *

ఆరోజు ఆదివారం. మధ్యాహ్నం మూడు గంటలయింది. వీధి వరండాలో రాజేశ్వరి, సోదెమ్మగారు గట్టిగా అరచుకుంటున్నట్లు దెబ్బలాడు కుంటునట్లుగా మాట్లాడు కుంటున్నారు. మంచంమీద పడుకుని 'మర్కంటైల్ లా' పుస్తకాన్ని తిరిగేసి పట్టుకుని చదువుకుంటోంది జయలలిత.

'కాఫీ పెట్టవే జయా!' అంటూ పురమాయించింది రాజేశ్వరి.

కూనిరాగం తీస్తూ లేచింది జయ.

'చదువుకునే పిల్లలు పనులు చేస్తారా? రాజేశ్వరీ! మా బావగారబ్బాయి చదువు కున్నపిల్ల కావాలని కోరి చేసికున్నాడు. ఇప్పుడు వాడిగడ్డి వాడికెదుమతోందాపిల్ల, ఇప్పుడెంత అఘోరిస్తే ఏం లాభం? నువ్వెన్ని చెప్పు రాజేశ్వరీ! ఎలాగైనా చదువు కున్న పిల్లలు చెప్పిన మాట వినరమ్మా. మొగుడంటే లక్ష్యం ఉంటుందా

ఏమన్నావా? మా పక్కింటి సావిత్రమ్మగారి కూతురి కొడుకు వాడూ ఇంతే, ఏరీ కోరీ చేసికున్నాడు చదువుకున్న పిల్లని. ఎందుకో కోపం వచ్చి ఓ లెంపకాయ వేసాడట. అంతే ఆమటక వాడికి విడాకులిచ్చేసి ఇంకో పెళ్ళి చేసేసి కుంది. దానికర్మం కాలా మొగుడన్నతర్వాత కొట్టకుండా ఉంటాడా? పెళ్ళయినప్పటి నుండి నేనెన్ని దెబ్బలు తిన్నాను? ఇంత పెద్ద దాన్నయ్యాక కూడ అప్పుడప్పుడు తగులుతూనే ఉంటాయి. ఏవో లోటుపాట్లు మనలో లేకపోతే ఊరికే కొడ్తారా? ఆ కొత్త మొగుడుమటుకు కొట్టకుండా ఉంటాడా?' మైక్ అవసరం లేకుండానే ఉపన్యసిస్తోంది సోదెమ్మగారు. స్టౌ వెలిగించి నీళ్ళు పడేసింది జయ. ఒకసారి ఆకాశం లోకి విశితంగా చూసింది. చమటలు గ్రక్కించే ఎండ చల్లని వెన్నెలలా కను పిస్తోంది. సూర్యుడు చందమామలా అగు పించాడు. ఆ చందమామలో ఒక నవ యువ కుని మోము నవ్వుతూ పిలిచింది. జయ లలిత హృదయం ఉప్పొంగింది.

'చదువుకి, దాంపత్యానికి సంబంధం

## కన్నెపిల్ల

ఏమిటి? ఎంత చదువుకుంటే మటుకు మనసుండదా? అందులో మమత్వుండదా? తనభర్తని తనెంతో ప్రేమగా చూచు కోవాలి. తను నిర్లక్ష్యం చేస్తుందా?— ఉహూ. లేదు. ప్రాణంకంటె మిన్నగా చూచుకుంటుంది. దైవంలా భక్తిగా ఆరా ధిస్తుంది. అతని పాదాలమీద పుష్పమై పోతుంది. ఆ పుష్పాన్ని కళ్ళకద్దుకుని హృదయానికి హత్తుకుంటాడు. నిండు హృదయంతో అతని కౌగిలిలో కరగి పోతుంది. పార్వతీ పరమేశ్వరుల్లా, లక్ష్మీ నారాయణుల్లా, సరస్వతీ బ్రహ్మలవలె, రాధామాధవులలాగా, రతీమన్మథుల్లా నందన వనజీవితాన్ని గడిపి జన్మ పునీతం చేసి కోవాలి.'

'ఒకవేళ తన భర్త దుర్మార్గుడైతే, స్త్రీలోలుడైతే?' ఆమె అరమోడ్పు కన్ను లదరిపడ్డాయి.

'అమ్మో ఇంకేమన్నా ఉందా? తను భరించలేదు. తన గుండెలు బ్రద్దలయి పోవూ! అప్పుడు మరి తానేం చేయాలి? విడాకులిచ్చేస్తుందా?—ఉహూ. తనెప్పుడూ అలా చేయదు. పవిత్రమైన వివాహ బంధాన్ని తెంపేసుకుంటుందా? కావాలని పెళ్ళిచేసికుని మళ్ళీ విడిపోతుందా? అలా ఎప్పుడూ చేయదు, తన తెలివి తేటలతో భర్తని మంచివాడిగా మార్చాలి. తన ప్రేమ సాగరంలో అతడిని ముంచివెయ్యాలి, ప్రేమ కవ్యముతో అతని హృదయాన్ని చిలికి వెన్న తియ్యాలి. అతని కన్నులకింపుగా, వీనుల విందుగా, మనోరంజకంగా తనుంటే తనను వదలి అతడెక్కడికి వెళ్తాడు? తననెందుకు బాధపెడ్తాడు? తన గృహాన్ని తను స్వర్గ సీమను చేసికోలేదా? అయినా తనకు మంచి మొగుడొస్తాడని అంతరాత్మ చెప్తోంది. చిన్నప్పటినుండి గొబ్బెమ్మలనుపెట్టి పూజ చేసి కుంటోంది. 'మొగలి పువ్వంటి మొగుణ్ణియ్యవే' అంటూ వాటికి ప్రదక్షి ణాలు చేస్తోంది.'

ఆమె పెదవులమీద చిరునవ్వు చిందు లాడింది.

ఆమె శరీరానికి వెచ్చగా తగిలింది, మధురాను భూతికి లోనవుతూ మైమర చింది. ఒక్కసారి భగ్గుమంది జయలలిత శరీరం. ఊహాలోకాల్లో విహరిస్తూ తన ఉనికినే మరచింది జయ. ఆమె పైటజారి స్టౌమీద పడటం చూసుకోలేదు పాపం.

'అమ్మా! అమ్మా!' అంటూ గావు కేకలు పెట్టింది. కబుర్లలో కంప్లీట్‌గా మునిగిపోయిన తల్లికీ, సోదెమ్మగారికీ ఆ పిలుపు అందలేదు. వాళ్ళసోది తగులడ బయటి ప్రపంచాన్ని మరచిపోయినట్లు న్నారు వాళ్ళు. ఆఫీసుకెళ్ళిన తండ్రికి, మ్యాటనీ షోకెళ్ళిన అన్నయ్యకి, ఆటల కెళ్ళిన పిల్లలకి అసలే వినిపించదా పిలుపు.

'ఎంతసేపే కాఫీ కలపడం ?' అంటూ వచ్చింది రాజేశ్వరి.

కుందనపు బొమ్మలాంటి జయలలిత కమిలిపోయి క్రిందపడి ఉంది మూల్గుతూ.

ఒక్కసారిగా బావురుమంది రాజేశ్వరి.

* * *

ఊరంతా గుప్పుమంది జయలలిత మరణ వార్త.

'అయ్యో! విన్నారా? జయలలిత ఆత్మ హత్య చేసికుందట. చాటుమాటుగా తిరిగితే కడుపొచ్చిందట. — భరించలేక వళ్ళు

## నటిగా కంటె నిర్మాతగానే ఆనందం!

వాసంతి

తెరకి పరిచయమైనఅనతికాలం లోనే ప్రేక్షకుల ఆదరాభిమానాల్ని చూరగొన్నవారిలో వాసంతి ఒకరు. ఆమె ఇక చిత్రాల్లో నటించదని తెలుసుకున్నపుడు అభిమానులు తప్పక నిరాశ పడతారు. వారిని పూర్తిగా నిరాశ పరచకుండా ఇప్పుడు నిర్మాతగా పరిచయమవుతున్నారు.

ఇదివరలో కొన్ని డబ్బింగు చిత్రా లనువిడుదల చేశారు. ఇప్పుడు కల్ప నాలయా బ్యానర్ మీద స్ట్రెయిట్ పిక్‌గా 'భలేపాప' చిత్రాన్ని నిర్మి స్తున్నారు.

'నటించడంకంటె చిత్రాలని నిర్మించడమే సరదాగా వుంటుంది.' అన్నదామె. అంచేత ఇక ముందు నిర్మాతగానే స్థిరపడ దలచినట్లు ఆమె చెప్పారు.

సెట్‌లో ఆమె ఉత్సాహం చూస్తుంటే ఎవరికయినా అలానే అనిపిస్తుంది. నవ్వులోనే ఆజ్ఞాపన మిళాయించగల మనస్తత్వం ఆమెది. తానొచ్చకుండా ఇతరులను నొప్పించ కుండా నవ్వుతూ నవ్విస్తూ అందరి సహకారాన్ని తీసుకుంటూ పనిని సమ గ్రంగా నిర్వహించుకోగల చాకచక్యం ఆమెలో కనిపిస్తుంది.

'ఖోస్లా కమిటీ సూచనలు చిత్రా లని తప్పకుండా విజయవంతం చేస్తాయి.' నిర్మాతగా 'ముద్దు'మీద ఆమె అభిప్రాయం ఇది. నటించబోవడం లేదుగనక 'నటి'గా ఆమె అభిప్రాయం రిజర్వ్‌డ్‌గానే వుండిపోయింది !

—ఒ: వి.

అంటించుకుని చచ్చిపోయింది' — ఇంటా, బయటా, కాలేజీలోను ఎక్కడ చూసినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. స్నేహితురాలి వియోగంతో ఏడ్చి ఏడ్చి ఉషశ్రీ కళ్ళు ఎర్రటి జ్యోతులైపోయాయి. అసలే కుమిలిపోతూన్న ఆమె గుండెల మీద సమ్మెటపోటులా తగిలింది ఈ అపవాదు.

'నన్ను అన్యాయం చేసిపోయావా జయా? నాకు తెలుసు జయా! నాకు తెలుసు. నువ్వెంతో మంచిదానివి. నిప్పు లాంటి దానివి. నీ హృదయంలోని పవిత్ర భావాలు, ఉదాత్తాశయాలు, నీ కన్నులలోని బంగారుకలలు నీకు, నాకు, దేవుడి తప్ప ఎవరికి తెలుస్తాయి జయా? నీవు లేకుండా నేను బ్రతకలేను జయా! నీలాటి ఆత్మీయురాలు నా కెక్కడ దొరుకుతుంది? నేను బ్రతకలేను. నేనూ, వచ్చేస్తాను నీ దగ్గరకు. ఎక్కడున్నావు నా జయా?

# మాయ అన్ని బట్టలను అంత అందంగా ఇంత చిన్న టిల్ బిళ్లతో ఎలా ఉతుకుతుంది?

మాయ అన్ని బట్టలను, అంత అందంగా, అంత తెల్లగా, తళతళలాడేటట్లు, అంత చిన్న సబ్బు బిళ్ళతో ఏలా ఉతుకుతుంది? అదే టిల్ సబ్బు యొక్క గొప్పతనం! బట్టలను పూర్తిగా శుభ్రపరచి, తెల్లగా, తళతళలాడుతూ క్రొత్తగా వుండేటట్లు చేయడంలో దాని ప్రభావం అమోఘం.

టిల్ సబ్బు యొక్క అద్భుత ప్రభావం ఉతుకుటలో ఎంతో పొదుపును చేకూర్చుతుంది. అదే విధంగా మాయ ఎన్నో బట్టల్ని ఉతుకుతూ వుంటుంది.

తెలుపును అతి తెల్లగాను
కాంతిని అతి కాంతివంతంగాను
శుభ్రతను అతి శుభ్రంగాను



టిల్ సబ్బుతో చేయవచ్చు

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

ASP-TIL-TC-32 TEL


# కన్నెపిల్ల

ఎక్కడున్నావు ? నాకు చెప్పు.' అంటూ ఉషశ్రీ హృదయం ఆక్రోశిస్తోంది. ఎక్కడ చూసినా తనను పిలుస్తున్నట్లుగా చిరునవ్వు ముఖంతో జయే కనిపిస్తోంది. అంతలోనే మంటల్లో మండుతూ దీనంగా ఏడుస్తూ వద్దని వారిస్తూన్న జయలలిత ముఖం కనబడింది — ఉషశ్రీ హృదయం భగ్గుమంది.

'హు ! ఎంత నీచమైనది ఈ లోకం? నిజా నిజాలు తెలియకుండా నోటికొచ్చినట్లు వాగడమేనా ? జయలలితకున్న సౌహార్ద్రగరిమ, సౌశీల్యం ఎవరికున్నాయి? అలాటి అమాయకురాలినా అనేది ? కన్నెపిల్ల జీవితం ఎంత నికృష్టం ? ఎంత కఠినం ? ఆఖరికి కన్నెపిల్ల చచ్చిపోతే కూడ పాపమేనా ? అసలే కడుపుశోకంతో ఏడుస్తూన్న ఆ తల్లిదండ్రుల హృదయాలకు ఇలాంటి అపవాదు ఎంత గొడ్డలిపెట్టు ? ఛీ! ఈ క్షుద్ర ప్రపంచంలో తనుండలేదు — ఎక్కడికో దూరంగా ఈ మనుష్యులు కనబడని చోటికి వెళ్ళిపోవాలి. కాని ఎక్కడికెళ్తుంది? తాను నిస్సహాయురాలు. తనూ కన్నెపిల్లే. తన జీవితమూ ఇంతే. తనే కాదు. ఎందరో కన్నెపిల్లలున్నారు. ఆ కన్యలను గన్న తల్లిదండ్రులున్నారు ఆ కన్యల కన్నయ్యలున్నారు. కానీ శీలాన్నంతా కూడ ఆలోచించకుండా అలాగ ఆడిపోసుకుంటారేం ? ఇదే నా లోకం తీరు ? ఒక కన్య ఇంకొక కన్యను విమర్శిస్తుంది. ఒక కన్య తల్లిదండ్రులు మరియొక కన్య తలిదండ్రులను విమర్శిస్తారు. ఇదేనా జీవితవిధానం? వీళ్ళకి సహృదయం లేదా ? తానేం చేయగలదు ? తను చెయ్యగల్గింది ఒక్కటే. కన్నీరు కార్చడం తప్ప ఏం చేయలేదు. భగవాన్ ! ఈ కన్నెపిల్లల జీవితాన్ని ఎందుకిలా చిత్రించావు?' అంటూ ఆక్రోశించింది ఉషశ్రీ ●